**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ | శనివారం 28 జూన్ 2025 | పేజీలు : 7 వేల : 2.00


## మున్సిపల్ ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు....



తెలంగాణలో తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది జనవరి 26 తో మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ విషయంలో దాఖలైన పిటిషన్ పై ఇవాళ తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ జాప్యంపై కారణాలు తెలపాలని ప్రభుత్వానికి నోటీసులు ఇస్తూ తదుపరి విచారణ వచ్చే నెల 11వ తేదీకి వాయిదా వేసింది.పంచాయతీ ఎన్నికలకు డెడ్ లైన్:మరో వైపు మూడు నెలల్లోగా పంచాయతీ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు మొన్న ఆదేశించిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 30 కల్లా ఫలితాలు వెల్లడించాలని డెడ్ లైన్ సైతం విధించింది. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టగా ఇంతలో మున్సిపల్ ఎన్నికల విషయంలో నోటీసులు రావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది. దీంతో తాజా పరిణామాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి.

## తేజేశ్వర్ హత్య కేసు ఛేదించిన పోలీసులు...

## ఎనిమిది మంది అరెస్ట్...




రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన గద్వాల జిల్లాకు చెందిన తేజేశ్వర్ హత్య కేసులో ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. 'ఎంత డబ్బయినా ఇస్తాను.. వాడిని చంపేయాల్సిందే' అన్న ప్రియుడి సూచన మేరకు తేజేశ్వర్ భార్య ఐశ్వర్య సుపారీ గ్యాంగ్‌తో ఈ హత్య చేయించినట్లు పోలీసులు నిర్ధారించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ శ్రీనివాసరావు గురువారం వెల్లడించారు. కర్నూల్ పట్టణానికి చెందిన తిరుమల్‌రావు ఓ బ్యాంక్‌కు అనుబంధంగా పనిచేసే హెూమ్‌లోన్ లిమిటెడ్ కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు.ఇదే ఆఫీస్‌లో పనిచేసే స్వీపర్ సుజాత ఆర్థిక అవసరాలు తీరుస్తుండడంతో ఇద్దరి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. తర్వాత సుజాత కూతురు ఐశ్వర్యతోనూ వివాహేతర సంబంధం పెట్టుకొని పెండ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఇదిలా ఉండగానే ఐశ్వర్యకు గద్వాల జిల్లాకు చెందిన తేజేశ్వర్‌తో డిసెంబర్‌లో ఎంగేజ్‌మెంట్, గత నెలలో పెండ్లి జరిగింది. తర్వాత ఐశ్వర్య, తిరుమలరావు కలుసుకోసం కష్టంగా మారడంతో తేజేశ్వర్‌ను హత్య చేసేందుకు నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలో తిరుమలరావు తనకు పరిచయం ఉన్న, హెూమ్ లోన్ ఏజెంట్‌గా పనిచేసే కుమ్మరి నాగేశ్ అనే వ్యక్తిని కలిసి హత్య గురించి చెప్పాడు. తేజేశ్వర్‌ను హత్య చేస్తే కావాల్సినంత డబ్బు ఇవ్వడంతో పాటు లోన్స్‌కు సంబంధించిన ఫైల్స్‌ను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తానని హామీ ఇచ్చాడు. దీంతో నాగేశ్, చాకలి పరశురాముడు, చాకలి రాజు, మోహన్, తిరుపతయ్యను కలిసి విషయం చెప్పాడు.పొలాలు కావాలంటూ వచ్చి...తిరుమల్‌రావుతో డీల్ కుదుర్చుకున్న సుపారీ గ్యాంగ్ తేజేశ్వర్‌ను హత్య చేసేందుకు స్కెచ్ వేశారు. ఇందులో భాగంగా తేజేశ్వర్‌కు ఫోన్ చేసి తాము హెూమ్‌లోన్ ఏజెంట్లుగా పనిచేస్తున్నామని, తమకు ఏమైనా స్థలాలు చూపిస్తే మంచి కమీషన్ ఇస్తామని నమ్మించారు. తర్వాత 17వ తేదీన కర్నూల్ నుంచి గద్వాలకు వచ్చిన గ్యాంగ్ సభ్యులు తేజేశ్వర్‌ను కారులో ఎక్కించుకొని మొగిలి రావల్ చెరువు శివారులోని ఓ పొలం వద్దకు వెళ్లారు.అక్కడి నుంచి మరో ప్లేస్‌కు వెళ్తుండగా.. అప్పటితే తాము తెచ్చుకున్న కత్తులు, వేటకొడవళ్లతో కారులోనే తేజేశ్వర్ గొంతు కోసం హత్య చేశారు. డెడ్‌బాడీని సీటు కింద వేసుకొని ఎర్రవల్లి మీదుగా పంచ లింగాలకు చేరుకున్నారు. అక్కడ తిరుమల్‌రావును కలువగా అతడు కొత్త డ్రస్సులు, రూ. లక్ష ఇచ్చాడు. అక్కడి నుంచి నంద్యాల రోడ్డు వెంట వెళ్తూ పాణ్యం ఘాట్‌రోడ్డులో సుగానిమిట్ట వద్ద గల గాలేరు నగరి కెనాల్‌లో తేజేశ్వర్ డెడ్‌బాడీని పడేసి కర్నూలుకు వెళ్లిపోయారు.

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం....



తెలంగాణాలో ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు మేలు జరిగేలా.. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ఫ్) ఆధ్వర్యంలో మినీ గోదాముల నిర్మాణానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందుకోసం ఒక్కో గోదాము నిర్మాణానికి రూ. 15లక్షలు కేటాయించింది. ఈ గోదాములను నిర్మించి మహిళా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం భావిస్తోంది.రైతులు తమ పంటకు గిట్టుబాటు ధర రానప్పుడు దళారులకు అమ్ముకొని నష్టపోకుండా ధాన్యం నిల్వ చేసుకునేలా మినీ గోదాముల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మినీ గోదాముల నిర్మాణానికి ఇప్పటికే స్థలాలు గుర్తించిన మండలాల్లో నిర్మాణ పనులు చేపట్టనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 184 మినీ గోదాములను నిర్మిస్తుండగా.. అందులో 100 గోదాముల నిర్వహణ బాధ్యతలను మండల సమాఖ్యలకు, 84 గోదాముల బాధ్యతలను ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.కొత్తగా నిర్మాణంచేసే మినీ గోదాములను రాష్ట్రంలోని 31 జిల్లాల్లో నిర్మాణంకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుంది. అత్యధికంగా నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈ మినీ గోదాముల నిర్మాణం జరగనుంది. మిగిలిన ప్రాంతాల్లోనూ స్థల సేకరణపై జిల్లా కలెక్టర్లు కూడా ప్రత్యేక దృష్టిసారించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. త్వరలో గోదాముల నిర్మాణాన్ని ప్రారంభించాలని సూచించింది. అయితే, ఒక్కో గోదాములో ఎన్ని క్వింటాళ్ల ధాన్యం స్టోరేజీ చేయాలో నాబ్ కిసాన్ సంస్థ అంచనాలను రూపొందిస్తుంది.రైతులకు దళారుల బెడద నుంచి విముక్తి కల్పించడంతోపాటు.. మద్దతు ధరతో ధాన్యం విక్రయించుకునేలా మినీ గోదాములను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తుంది. రైతులు తమ ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకోవడంతోపాటు ధరలు పెరిగినప్పుడు అమ్ముకోవచ్చు. ఈ గోదాముల నిర్మాణం, నిర్వహణను సెర్ప్ పర్యవేక్షించనుంది. దీనిపై మహిళా సంఘాలకు, సమాఖ్యలకు శిక్షణ అందించనున్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం...

## రాబోయే 5 రోజుల్లో వర్షాలు...





రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు మళ్లీ యాక్టివ్ అవుతున్నాయి. మూడు వారాల నుంచి స్తబ్దుగా ఉన్న రుతుపవనాల్లో మళ్లీ కదలిక రావడంతో పలుచోట్ల వర్షాలు పడుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో అతి భారీ వర్షాలు కురిశాయి. భద్రాద్రి కొత్తగూడెం, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, నిర్మల్, కరీంనగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడ్డాయి. అత్యధికంగా ఆదిలాబాద్? జిల్లా జైనథ్?లో 13.8 సెంటీ మీటర్ల వాన పడింది.అదే జిల్లా తాంసిలో 13.5 సెంటీ మీటర్లు, భోరజ్?లో 12.6, తలమడుగులో 12.1, ఇచ్చోడలో 11.8, గుడిహత్నూర్?లో 11.1, బేలలో 10.6, ఆదిలాబాద్?లో 10.5 సెంటీ మీటర్ల చొప్పున వర్షం కురిసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 9.8 సెంటీ మీటర్లు, నిజామాబాద్ జిల్లా సాలూరలో 9.1, సిద్దిపేట జిల్లా నారాయణఖేడ్?లో 9, కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్?లో 8.5, నిర్మల్ జిల్లా పెంబిలో 7.7, మెదక్?లో 7.4, సిద్దిపేటలో 7.3 సెంటీ మీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. బంగాళాఖాతంలో అల్పపీడనం..ప్రస్తుతం బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడిందని, దాని ప్రభావంతో రానున్న 5 రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈదురుగాలుల ప్రభావం ఉంటుందని పేర్కొన్నది. గంటకు 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. పలు జిల్లాల్లో అతిభారీ వర్షాలూ కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## గచ్చిబౌలిలో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు...



హైదరాబాద్ ప్రజలకు ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించేవారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఈ ఫ్లైఓవర్‌తో గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడమే కాదు.ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుంది. మరో ఫ్లైఓవర్‌ను వ్యూహాత్మక రహదారి అభివృద్ధి కార్యక్రమం కింద రూ. 182.72 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఇది 1.2 కి.మీ పొడవు, 24 మీటర్ల వెడల్పుతో ఆరు లేన్‌లతో ఉంటుంది. ఇంకో ఆసక్తికర విశేషమేమిటంటే.. ఇది ఇప్పటికే ఉన్న రెండు ఫ్లైఓవర్లపై నిర్మించిన మూడవ నిర్మాణం.ఈ ఫ్లైఓవర్ కింద గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్.. అలాగే దాని పైన శిల్పా లేఅవుట్ ఫేజ్ 1 ఫ్లైఓవర్ ఉన్నాయి. ఇప్పుడు ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తోంది. ఈ ఫ్లైఓవర్ గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను చాలా వరకు తగ్గిస్తుంది. ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్, హాఫీజ్‌పేట్ మార్గాలకు వెళ్లే వాహనాలకు ఇది చాలా అనుకూలంగా ఉంటుంది.ఇది హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మెరుగైన కనెక్టివిటీని అందిస్తుంది. అలాగే ప్రయాణ సమయాన్ని ఆదా చేయడంతో పాటు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా ప్రయాణీకులను గమ్యస్థానాలకు వేగంగా చేరుస్తుంది. కొండాపూర్ ప్రాంతం నుంచి శంషాబాద్ విమానాశ్రయం.. అక్కడి నుంచి కొండాపూర్ ప్రాంతాలకు.. గచ్చిబౌలి వద్ద ఎలాంటి ట్రాఫిక్ జామ్‌లు లేకుండా నేరుగా చేరుకోవచ్చు. నగర అభివృద్ధి కోసం రూ. 7032 కోట్ల వ్యయంతో 28 ఫ్లైఓవర్లు, 13 అండర్‌పాస్‌లు, 4 %=నాదీ%లు, 03 రైల్వే అండర్‌బ్రిడ్జిలు, 10 రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పనులు టెండర్ దశలో పూర్తి కాగా.. ఒప్పంద దశకు చేరుకున్నాయి. కొన్ని త్వరలోనే ప్రారంభం కానున్నాయి.

## 2025–26 పాఠశాల కళాశాలలో ఎక్కువ అడ్మిషన్లు అయ్యేలా చూడాలి...



**–విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేయాలి...**

**–సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

2025 – 2026 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ , కళాశాలలో , ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువగా అడ్మిషన్లు అయ్యేలా చూడాలని , విద్యార్థిని , విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుకై , జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్స్ , ప్రధానో పాధ్యాయులు , మండల ఎడ్యుకేషన్ అధికారులు నిబద్ధతతో కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్ర వారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఇంటర్మీడియట్ , జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తునందున అదే దిశగా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యా బోధన చేయాలన్నారు. పిల్లలకు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మన విద్యా వ్యవస్థల్లో ఎలాంటి మార్పులు రావాలి , ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత సంవత్సరం కంటే ఈసారి ఎక్కువ మంది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర స్థాయి లో జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా ప్లాన్ చేసుకోవాలని దానికనుగుంగా బోధన చేయాలన్నారు. వారానికి ఒక్కసారి స్లిప్ టెస్ట్ లు పెట్టాలన్నారు. పరీక్షల సమయానికి పిల్లలపై ఒత్తిడి పెట్టకుండా ఇప్పటి నుండే స్లిప్ టెస్ట్ లు పెడుతూ వారు చదివే విధానాన్ని గమనిస్తూ ఉండాలి అన్నారు. విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులు , కమిటీ సభ్యులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి ఇప్పటి నుండే అభ్యాస దీపిక ఇవ్వాలని కోరారు. ప్రతి రోజు ప్రేయర్ లో వ్యక్తిగత శుభ్రత , డ్రగ్స్ పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల విషయంలో వీక్ గా ఉన్న పిల్లలకు హెల్త్ చెకప్ లు చేయించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులతో మొక్కలు నాటించాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని , విద్యార్థులకు 200 సైకిళ్లను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రోజా రమణి , జిల్లా విద్యాధికారి సత్యనారాయణ , ప్రిన్సిపాల్ లు , ప్రధానోపాధ్యాయులు, మండల ఎడ్యుకేషన్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులలో ఈనెల 30 వరకు 3 నెలల బియ్యం పంపిణీ...



**–తదుపరి జులై ఆగస్టు నెలలకు సంబంధించి బియ్యం పంపిణీ చేయబడదు...**

**–ఎలాంటి పొడగింపు ఉత్తర్వులు లేనందున డీలర్లు రేషన్ షాపు ముందు నోటీసు బోర్డు పెట్టాలి...**

**–నేడొక ప్రకటనలో వెల్లడించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని రేషన్ షాప్ డీలర్లు , లబ్ధిదారులకు ప్రస్తుతం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం జూన్ మాసంతో పాటు జులై ఆగస్టు నెలలకు గాను మూడు మాసముల సన్నబియ్యం పంపిణీ జూన్ 30వ తారీకు చివరి రోజుగా తెలియ పరచడైనది. ఇట్టి బియ్యం పంపిణీ విషయంలో తదుపరి ఎలాంటి పొడగింపు ఉత్తర్వులు లేనందున డీలర్లు అందరూ మీ మీ గ్రామాలలోని లబ్ధిదారులకు తెలియజేయగలరని అదేవిధంగా లబ్ధిదారులు కూడా మీకు రావలసిన మూడు మాసముల సన్న బియ్యమును ఈనెల అనగా 30.06.2025 వ తారీకు వరకు సంబంధిత డీలర్ షాపు రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి నేడు ఒక ప్రకటన లో తెలిపారు.

### పాతిలి మృతికి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచిన బిఆర్ఎస్ పార్టీ

## కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 27 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సీతంపేట గ్రామపంచాయతీ టిఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లౌడియా సత్యనారాయణ గారి తల్లి లావుడియా పాతిలిభర్త బాటలో ప్రయాణించిన గొప్ప ఆదర్శమూర్తి ఈరోజు మకాల మరణం చెందడం పట్ల దిగ్బ్రాంతిని వ్యక్తపరిచిన ఆత్మ కమిటీ చైర్మన్ ఒత్తుల వీరయ్య వారి స్వగృహానికి వెళ్లి లౌడియసత్యనారాయణ గారిని ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండలం ప్రముఖ ఆర్ఎంపి వైద్యులు మామిడాల సాంబశివరావు గారు చిట్లూరి సుధీర్ బాబు ఆర్యవైశ్య సంఘం నాయకులు కత్తి బాలకృష్ణ ప్రముఖ అంబేద్కర్ వాది సిపిఎం పార్టీ నాయకులు భూక్య శంకర్ సొసైటీ డైరెక్టర్ చందర్ భూక్య కిషన్ మాజీ సర్పంచ్ నెహ్రూ భూక్య కిసాన్ పుల్లారావు చంద్రగిరి కొండలుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఉద్యమకారుల శాంతియుత దీక్షలకు సంఘీభావం తెలుపుదాం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి



**వేములవాడ జూన్ 27 ( మన వార్త ప్రతినిధి )**

శుక్రవారం ఉద్యమకళాకారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తేదీ 30- 6-20 25 సోమవారం రోజున ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5: గంటల వరకు జరుగు టఫ్(%ఖఖీ%)రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారుల శాంతియుత దీక్షలకు 33 జిల్లాలోని కళాఉద్యమకారుల అధ్యక్షులు కన్వీనర్లు కోఆర్డినేటర్లు మండల అధ్యక్షులు కన్వీనర్లు కోఆర్డినేటర్లు మహిళా కళాకారుణీలు,అధ్యక్షురాల్లు కన్వీనర్లు కమిటీ సభ్యులు అందరూ కలిసి మీ యొక్క జిల్లాలలోని మరియు నియోజకవర్గంలోని మండల కేంద్రంలోని గ్రామస్థాయిలోని ఉద్యమకారుల శాంతియుత దీక్షల శిబిరాల వద్దకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలియజేస్తూ ఉద్యమ కళాకారులందరూ సంఘీభావం ప్రకటించాలని కోరుతున్నాము ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాఅధ్యక్షులు కనపర్తి హనుమాన్లు, బుర్రి శంకరయ్య వీర్నపల్లి మండల అధ్యక్షులు నేరెళ్ల ముత్యం గౌడ్ చందుర్తి మండల అధ్యక్షులు దొంగరి లక్ష్మిరాజం ఉపాధ్యక్షులు పుల్కం లచ్చయ్య భూత అంజయ్య చిదుర నాగరాజు వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు

### 1995లో గెలిచిన సర్పంచులకు, కోర్టు ఆదేశాలతో 6 నెల్లు అధికారం ఇవ్వని సంఘటనలు పునరావృతం కావద్దు, న్యాయపరమైన చిక్కులు రావద్దు..



**–పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా...**

**వేములవాడ , జూన్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

పంచాయతీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోగా నిర్వహించి,ఎన్నికల ఫలితాలను ప్రకటించాలని,30 రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేయాలని హైకోర్టు బుధవారం రోజున రాష్ట్ర ప్రభుత్వాన్ని,రాష్ట్ర ఎన్నికల సంఘంను కోరుతూ తీర్పునిచ్చిన విషయం విధితమేనని నరేందర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు 2025 మార్చి 17 న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ ఆమోధంకై పంపించిన బీసీ రిజర్వేషన్ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందాయా లేదా కేంద్ర ప్రభుత్వానికి వెళ్లాయా లేదా తెలియకుండేనని,ఒకవేళ గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి వెళ్లినట్లు అయితే కేంద్ర ప్రభుత్వం ఆమోదం పొందాల్సి ఉంటుందని నరేందర్ అన్నారు.బీసీ రిజర్వేషన్ బిల్లులు కేంద్ర ప్రభుత్వం ఆమోదం పొందాలంటే,పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగాలని,వర్షాకాల సమావేశాలు జూలై 21 నుండి ప్రారంభం కానున్నట్లుగా,జూలై 24 వరకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ఆదేశించినందున రిజర్వేషన్ బిల్లుల ఆమోదం కష్ట సాధ్యంగా మారిందని నరేందర్ తన ఆవేదనను వ్యక్తపరిచారు.హైకోర్టు విధించిన గడువు లోపుననే రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో, సమాలోచనలు చేసి,చట్టబద్ధంగా,శాస్త్రీయంగా ఉండే విధంగా, హైకోర్టు తీర్పు నేపథ్యంలో రిజర్వేషన్ల అంశంపై లోతుగా అధ్యయనం చేసి, బీసీ రిజర్వేషన్ బిల్లులకు సంబంధించిన ప్రత్యేక జీఓను జారీ చేయాలని లేదా ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను నిర్వహించి బీసీ బిల్లులను ఆమోదింప జేయాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను నరేందర్ కోరారు.1995 లో బీసీ రిజర్వేషన్లతో సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లకు ఆరు మాసాల వరకు హైకోర్టు ఆదేశాల మేరకు అధికారాలు అప్పగించలేదని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కోర్టు చిక్కులు రాకుండా,చట్టబద్ధంగా , శాస్త్రీయంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని,కోర్టు నిర్ణయాన్ని కుంటి సాకుగా చూపించి,కేంద్రంపై నెట్టేసి 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఎగనామం పెట్టొద్దని,ఎగనామం పెడితే బీసీ వర్గాలు ఊరుకునేది లేదని,తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలాగ,మరో బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందని నరేందర్ అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కోర్టు తీర్పు ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడం హర్షణీయమని నరేందర్ అన్నారు.భవిష్యత్ లో న్యాయపరమైన చిక్కులు రాకుండా,చట్టబద్ధంగా,శాస్త్రీయంగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని విజ్ఞప్తి.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**జహీరాబాద్, జూన్ 27 (మన వార్త):** రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు చిరాగ్ పల్లి ఎస్ఐ కె రాజేందర్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం తెలంగాణ సరిహద్దు మాడ్గి గ్రామ శివారు జాతీయ రహదారి 65 పై హైదరాబాద్ వైపు నుండి ముంబాయి వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఓ గుర్తు తెలియని వ్యక్తి (35–40) ని ఢీకొన్నది. అట్టి వ్యక్తికి తలకు బలమైన గాయాలయ్యి, తీవ్రమైన రక్తస్రావం జరిగి అక్కడికక్కడే చనిపోయాడు. బీదర్ కంట్రోల్ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు రాత్రి బీట్ డ్యూటీ చేస్తున్న కానిస్టేబుల్ మహేష్, హోంగార్డు శ్రీశైలం లు ప్రమాద స్థలానికి వెళ్లి, ప్రమాదంలో మృతి చెందిన మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కానిస్టేబుల్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడు నీలం రంగు ప్యాంటు, టీషర్ట్ ధరించి, నడుముకు మొల్దారం తో ఉన్నాడన్నారు. మృత దేహాన్ని గుర్తించిన వారు చీరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

## ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి భూమి పూజ..



**ఇల్లంతకుంట జూన్ 27 (మన వార్త ప్రతినిధి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రామోజీపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దే నిర్మాణానికి శుక్రవారం రోజున ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు.మండలంలో అన్ని గ్రామాలలో జూలై 7వ తేదీన ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలని సామాజిక న్యాయం సాధించిన మంద కృష్ణ మాదిగ ఆశయాలను నెరవేర్చడానికి మండలంలోని ఎమ్మార్పీఎస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ పిలుపునిచ్చారు.ఇల్లంతకుంట మండలంలో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయాలని అన్నారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు మాదిగ రామోజీపేటలో జండా గద్దె నిర్మాణానికి టెంకాయ కొట్టి శ్రీకారం చుట్టారు.మంద రాజు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆశయాలు కొనసాగిస్తామని జులై 7వ తేదీన అన్ని వర్గాల ప్రజలతో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు బెజ్జంకి రవి,మండల ఉపాధ్యాయులు సావనపెల్లి నాంపల్లి కాసుపక సురేష్,బొడ్డు వెంకటేశం సీనియర్ నాయకులు పసుల వెంకన్న,గ్రామ కమిటీ సభ్యులు బుత్కూరి ఆంజనేయులు,మధు,రవి,తిరుపతి,మల్లయ్య,మాదిగ కుల బంధువులు పాల్గొన్నారు.

## ఇల్లందు సి ఐ బత్తుల సత్యనారాయణ సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలి



**–జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెట్టెల సైదు బాబు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 27( మన వార్త ప్రతినిధి)**

సుజాత నగర్భర్త చేతిలో మోసపోయిన ఒక ఆడబిడ్డ కు న్యాయం చేయాలని భావించి, తన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భర్త బంధువులను కౌన్సిలింగ్ కు పిలిస్తే కౌన్సిలింగ్ కు వచ్చిన వారిపట్ల దురుసుగా ప్రవర్తించారని ఎటువంటి ఆధారాలు లేకుండా, ఏ చిన్న ఆరోపణలు లేకుండా నిజాయితీ గల ఇల్లందు సీఐ ని సస్పెండ్ చేయడం చాలా దారుణం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మెట్టెల సైదుబాబు స్పష్టం చేశారు.న్యాయం కోసం ఆశ్రయించే మహిళల పట్ల పోలీసు ఉన్నతాధికారులకు మోసపోయిన మహిళకు న్యాయం చేయకపోగా ఒక మోసగాడిని సపోర్ట్ చేస్తున్న పోలీసు ఉన్నతాధికారులు. భద్రాద్రి జిల్లాలో కేసుల విషయంలో మహిళాల విషయంలో ఎక్కడ పొరపాటు చేసిన దాఖలాలు లేవని, ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ గల వ్యక్తి అని,ఆయన మీద ఉన్న సస్పెన్షన్ ఎంత మాత్రం సరి కాదని కావాలని బీసీ ఎస్సీ ఎస్టీ అధికారులపై ఒత్తిడిని తీసుకొచ్చి సస్పెన్షన్ చేయడాన్ని ఖండిస్తూ వెంటనే సస్పెన్స్ ఎత్తివేయాలి

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే...



**–కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ గ్రామ పంచాయితీ వద్ద పట్టణానికి మరియు మండలంలోని గ్రామాలకు మంజూరైన 16.08కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం రోజు శంకుస్థాపన చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు పది సంవత్సరాల పాటు ఒక్క రేషన్ కార్డు ఇయ్యలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నూతన రేషన్ కార్డులు , కొత్త కుటుంబ సభ్యులను చేర్చే కార్యక్రమం చేస్తున్నమన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన , కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయం కోసం నీచానికి దిగిందని ప్రతి పక్ష నాయకుల ఫోన్లు , జడ్జిల ఫోన్లు , కుటుంబ సభ్యుల ఫోన్లు కూడా వినడం దారుణమని ఫైర్ అయినా స్థానిక ఎమ్మెల్యే. మండలంలోని జూలూరు బ్రిడ్జి , జంపల్లి బ్రిడ్జి నిధులు తీసుకోచ్చి పూర్తి చేస్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు పంజాల రామాంజ నేయులు గౌడ్ , గోలి నరేందర్ రెడ్డి , పోట్టోల శ్యామ్ గౌడ్ నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు పాల్గొన్నారు.

# గర్భిణులు బాలింతలు పోషకాహారం తీసుకోవాలి



**-ఐసిడిఎస్ సూపర్వైజర్: పద్మ...**

**శంకరపట్నం:జూన్ 27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

గర్భిణీలు బాలింతలు సరైన పోషకాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ అన్నారు.శంకరపట్నం మండలం కొత్తగట్టు సెక్టార్ పరిధిలోని మొలంగూర్ అంగన్వాడి సెంటర్-3 లో శుక్రవారం గ్రామ సభకు ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. ఇంట్లో మహిళ బాగుంటేనే కుటుంబం బాగుంటుందని,వానాకాలం సీజన్లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు.ఇప్పుడు ఎక్కువగా డయేరియా వ్యాప్తి చెందే అవకాశం ఉందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఓ ఆర్ ఎస్ ద్రవణాన్ని ఎలా తయారు చేసుకోవాలో క్లుప్తంగా వివరించారు.ఐదేళ్ల లోపు పిల్లల్ని తప్పకుండా అంగన్వాడికి పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గీత, అంగన్వాడి టీచర్ లు,ఆశ కార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు.

# గూడూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు...



**-హాజరైన భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో 60 లక్షల రూపాయల హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్ఎండిఎ) నిధులతో , 10 లక్షల రూపాయల ఎస్సి సబ్ ప్లాన్ నిధులు , జైనపల్లి గ్రామంలో 40 లక్షల రూపాయల హెచ్ఎండీఏ నిధులు , కొండమడుగు గ్రామంలో 80 లక్షల రూపాయల హెచ్ఎండీఏ నిధులు , 40 లక్షల రూపాయల ఎస్సి సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏ ఒక్కరికి కూడా ఇండ్లు..రేషన్ కార్డులు మంజూరు చేయలేదని , రైతుల ఎవరికీ రుణమాఫీ చేయలేదని , గత ప్రభుత్వంలో ఎక్కడి వేసిన గొంగడి అక్కడే ఉ ఒదన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు తప్ప మరి ఎక్కడ కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టలేదన్నారు. బిఆర్ఎస్ ది కుటుంబ పాలన కాంగ్రెస్ ది ప్రజా పాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు పలు గ్రామ శాఖ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశూర్‌ఖానా పరిసరాల్లో అభివృద్ధి పనులు పూర్తి



**-మొహరం పండుగకు ముందస్తు ఏర్పాట్లలో ఎమ్మెల్యే మార్గదర్శకత్వంలో మైనార్టీ నాయకుల కృషి...**

**మల్కాజ్గిరి జిల్లా జూన్ 27 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**

అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చబొల్లారం 133వ డివిజన్‌లో మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆశూర్‌ఖానా ప్రాంతంలో శుభ్రత మరియు వీధి దీపాల పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యేమార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాలు వేగవంతంగా అమలు అయ్యాయి.వీధి దీపాల ఏర్పాటుతో రాత్రివేళల రవాణా సౌకర్యాలు మెరుగయ్యాయి.అదే సమయంలో పరిసరాల పరిశుభ్రత పనులు చేపట్టడం ద్వారా ముస్లిం సోదరులకు పవిత్ర మొహరం రోజుల్లో ఆధ్యాత్మిక చట్రంలో విఘ్నాలు కలగకుండా ఉండేలా చర్యలు తీసుకున్నారు.ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో మైనార్టీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ జవీద్ నేతృత్వంలో మొహమ్మద్ అఫ్జల్, మొహమ్మద్ రషీద్, అబ్దుల్ హాఫీజ్, షేక్ అహ్మద్ తదితరులు చురుకైన పాత్ర పోషించారు.ప్రజల సమస్యలను సమయానుసారంగా గుర్తించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ పని చేయడంలో వారి దృఢ సంకల్పం స్పష్టంగా కనిపించింది.స్థానికులు ఈ అభివృద్ధి పనులను హర్షించడంతో పాటు నాయకులపై కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.వీధుల్లో వెలుగు రావడం,పరిసరాలు శుభ్రంగా ఉండటం గొప్ప పని.ప్రజల అవసరాలను ప్రభుత్వానికి చేరవేసిన మా మైనార్టీనాయకులకు ధన్యవాదాలు'' అంటూ స్థానికులుఅభిప్రాయపడ్డారు.ఇదే స్థాయిలో మరిన్ని అభివృద్ధి పనులనుచేపడతామని,ప్రజల మద్దతుతో సేవల పరంపర కొనసాగుతుందని మైనార్టీ నాయకులు హామీ ఇచ్చారు.

# మురళీకృష్ణ కాలనీ అభివృద్ధికి కీలక చర్యలు కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్




**బోర్‌వెల్ ప్రారంభోత్సవం పార్క్ అభివృద్ధికి రూ.15 లక్షల నిధుల మంజూరు..**

**మల్కాజ్గిరి జిల్లా జూన్ 27 మన వార్త - జిల్లా ప్రతినిధి అంతోని :**

అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చబొల్లారం డివిజన్ 133లో ఉన్న మురళీకృష్ణ కాలనీ, ఐస్ ఫ్యాక్టరీ రోడ్డులో బోర్‌వెల్ త్రవ్వకంతో పాటు పంప్‌సెట్ ఏర్పాటుపై ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,"కాలనీ అభివృద్ధి దిశగా మరో మైలురాయి వేస్తున్నాం. పార్క్ అభివృద్ధి కోసం రూ.15 లక్షల నిధులు మంజూరు చేయబడినాయి. వాక్ ట్రాక్, బెంచీలు, మొక్కల నాటకం, ఇతర సుందరీకరణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మరియు సభ్యులు కాలనీలోని అంతర్గత డ్రెయినేజ్ సమస్యను ప్రస్తావించగా, కార్పొరేటర్ తక్షణమే స్పందించారు. వాటర్ వర్క్స్ డీజీఎం సంబయ్య మరియు అల్వాల్ మేనేజర్ సుజయ్ లతో టెలిఫోన్ ద్వారా మాట్లాడి సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పొరేటర్‌ను ఘనంగాసత్కరించారు.కాంగ్రెస్ పార్టీ నుండి డివిజన్ అధ్యక్షుడు బొబ్బిలి సురేందర్ రెడ్డి, వెంకటేష్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కొండయ్య, నవీన్, దేవా, దిలీప్ రెడ్డి, వెంకట్ గౌడ్, సుందీప్ రెడ్డి, కె. చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే కాలనీవాసులు భూపతి రెడ్డి, సంతోష్, సతీష్ రెడ్డి, మున్నేర్, సుధాకర్, నాయుడు, మహేందర్ కె, ప్రభాకర్, శివకుమార్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# డిపెండెంట్ ఉద్యోగులకు వారి 10 క్లాస్ మెమో ఆధారంగా ఉన్న పేర్లతో సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



**-టీ బి జి కేఎస్ వైస్ ప్రెసిడెంట్ బాబుక్యాంప్ మాజీ ఎంపీటీసీ కూసన వీర భద్రం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 27( మన వార్త ప్రతినిధి)**

సింగరేణి యాజమాన్యం స్ట్రక్చరల్ మీటింగ్ సింగరేణి ప్రధాన కార్యాలయం లో నిర్వహించకుండా ఇల్లందు గెస్ట్ హౌస్ లో నిర్వహించారు డిపెండెంట్ 10 క్లాస్ మెమో ఆధారంగా పేరు మార్పు ఉద్యోగులు మీటింగు ను అడ్డుకుంటారని అయినా టీ బి జి కే ఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీర భద్రం ఆధ్వర్యంలో డిపెండెంట్ ఉద్యోగులు ర్యాలీగా ఇల్లందు గెస్ట్ హౌస్ కి వెళ్ళారు సింగరేణి యాజమాన్యానికి వినతి పత్రం ఇవ్వటానికి అక్కడ మరియు పోలీసు సిబ్బంది అడ్డుకొని యాజమాన్యాన్ని కలవటానికి వచ్చిన టీబీజీక్స్ యూనియన్ నాయకులను అనుమతించ లేదు.2022 లో ఆర్ ఎల్ సి సమక్షంలో అన్నీ యూనియన్ల సాక్షిగా డిపెండెంట్ ఉద్యోగులకు వారి క్లాస్ మెమో ఆధారంగా పేరు మార్పుకు అంగీకరించిన యాజమాన్యం ఇప్పుడు ఆ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ విజిలెన్స్ వారిచే విచారణ చేయిస్తూ కాలయాపన చేస్తున్నది ఈ సాగతీత ధోరణితో ముగ్గురు యువకులు ఉద్యోగము రాదేమో అన్న భయముతో బలవర్మరణం పాలయ్యారు ఇప్పటికైనా యాజమాన్యం తాత్సారం చెయ్యకుండా సమస్య పరిష్కారం చేసి డిపెండెంట్ ఉద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ కాయక్రమములో శివ,నవీన్,తోగురు రాజశేఖర్,పవన్,పాషా తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**జూన్ 27 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మున్సిపాలిటి హనుమాన్ నగర్ 16వ వార్డు కమలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భగత్ సింగ్,తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుకనుకసత్యనారాయణ, భీమయ్య, బిఆర్ఎస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, తర్నికల్ రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తాళ్ల సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9 దేశవ్యాప్తంగా కార్మిక సమ్మెను విజయవంతం చేయాలి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్.



**-కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలి జిహెచ్ఎంసి కార్మికులకు రూ.26,000 కనీస వేతనం, రూ.10,000 పెన్షన్ ఇవ్వాలి...**

**మల్కాజ్గిరి జిల్లా జూన్ 27 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి సర్కిల్ మున్సిపల్ కమిషనర్‌కు సీఐటీయూ జిల్లా ఆధ్వర్యంలో జూలై 9న జరగనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెకు సంబంధించిన నోటీసు సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ %-% మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు."బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలను మరింత దూకుడుగా అమలు చేస్తోంది. కార్పొరేట్ గుత్త సంస్థలకు వేల కోట్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటూ, కార్మికుల సంక్షేమ పథకాలను తగ్గించుతోంది. పేదలు, మధ్యతరగతి ప్రజలు ఈ విధానాల వలన ఆర్థికంగా నష్టపోతున్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆరోగ్య సమస్యలు అధికమవుతున్నాయి. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం విధానాల వల్లే తీవ్రతరం అవుతున్నాయి," అని విమర్శించారు.అలాగే జిహెచ్ఎంసి కార్మికుల కోసం కనీస వేతనం రూ.26,000/-, అలాగే నెలవారీ పెన్షన్ రూ.10,000/- ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ న్యాయమైన డిమాండ్లను సాధించేందుకు జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మల్కాజ్గిరి కార్మికులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలి," అని ఎన్. శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మల్కాజ్గిరి సర్కిల్ మున్సిపల్ కార్యదర్శి కె. నాగరాజు, మున్సిపల్ నాయకులు ఐలయ్య, కృష్ణ, కనగయ్య, అనురాధ, పద్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రఖ్యాత హెలెన్ కిల్లర్ 145వ జయంతి ఘనంగా నిర్వహణ



**-వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వేడుకలు వికలాంగులకు స్ఫూర్తిదాయక సంఘటన...**

**మల్కాజ్గిరి జిల్లా, జూన్ 27 (మన వార్త - జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి జిల్లా కేంద్రంగా మల్కాజిగిరి జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ప్రపంచ ప్రఖ్యాత వికలాంగుల నాయకురాలు హెలెన్ కిల్లర్ 145వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.హెలెన్ కిల్లర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి ఆమె సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్పీఎస్ జిల్లా ఇంచార్జ్ తిపరపు లక్ష్మణ్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు కేశపగా రాంచందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వాడేపల్లి శివకుమార్ మాదిగ, జిహెచ్ఎంసి వీఆర్పీ దసరి బాబు పాల్గొన్నారు.ఎన్. వినయ్ మాట్లాడుతూ "హెలెన్ కిల్లర్‌కు కనుబొమ్మలు లేకపోయినా, మాటల శక్తి లేకపోయినా, వినికిడి లేకపోయినా... ఏ మాత్రం తలొగ్గకుండా పీజీ చదువుకుని ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచారు. ఆమె స్థాపించిన ఫౌండేషన్ ద్వారా అనేకమంది వికలాంగులకు మార్గదర్శకురాలయ్యారువికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆమె జీవితాన్ని మనం ఆదర్శంగా తీసుకోవాలి," అని అన్నారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులుకె.బి. జయహరి, పి. రాములు యాదవ్, జి. శోభ, ఆర్. జ్యోతి, ఎస్. గణేష్, ఎస్. కీర్తి, చిన్న రవి, బి. లక్ష్మి, జె. విజయకుమార్, రజిత, సుశీల, నాగేష్, మాసపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.జయంతి వేడుకలు ఎంతో ఆధ్యాత్మికతతో, సేవా దృక్పథంతో నిర్వహించబడిన ఈ సందర్భంగా, హెలెన్ కిల్లర్ సేవలను గుర్తు చేస్తూ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆమె త్యాగాల్ని స్మరించారు.

# బొల్లారం ప్రభుత్వ జూనియర్ కాలేజీకి కొత్త భవనం ప్రారంభం ఎమ్మెల్యే శ్రీగణేష్




**-గ్లాండ్ ఫార్మా సిఎస్ఆర్ నిధులతో నిర్మాణం ప్రభుత్వ విద్యపై ఎమ్మెల్యే విశ్వాసం...**

**సికింద్రాబాద్ కంటోన్మెంట్, జూన్ 27 మన వార్త ప్రతినిధి అంతోని :** బొల్లారం ప్రాంతంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ అభివృద్ధికి గ్లాండ్ ఫార్మా కంపెనీ సిఎస్ఆర్ నిధుల ద్వారా నూతన భవన నిర్మాణం పూర్తి అయ్యింది. ఈ భవనాన్ని ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"కోట్ల రూపాయలు ఖర్చు చేసి కాలేజీ భవనాన్ని నిర్మించిన గ్లాండ్ ఫార్మా కంపెనీ సేవా భావం ప్రశంసనీయమైనది. ప్రభుత్వమే అన్ని అభివృద్ధి పనులు చేయడం సాధ్యం కాదు. ప్రైవేట్ సంస్థలు, వ్యక్తులు సమాజం పట్ల తమ బాధ్యతను గుర్తించి ముందుకు వస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది," అన్నారు.అలాగే ప్రభుత్వ విద్యాసంస్థల స్థాయిలో చదువుకున్న విద్యార్థులు కూడా పట్టుదల, క్రమశిక్షణతో ఉన్నత స్థాయిలో విజయాలు సాధిస్తున్నారని చెప్పారు. తాను సహా సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులేనని గుర్తు చేశారు.నేటి యువత అనవసరంగా సోషల్ మీడియా వాడకంలో మునిగి పోతున్నారు. అవసరమైనంత వరకు వాడుకోవాలి కానీ, దానికి బానిసలు కాకూడదు. రీల్స్ చూస్తూ విలువైన సమయాన్ని వృథా చేయవద్దు" అని విద్యార్థులకు హితవు పలికారు.విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు, టీచర్లకు, తాము చదివిన పాఠశాల కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కాలేజీ అభివృద్ధికి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రూ.25 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎంతో చరిత్ర కలిగిన కాలేజీకి కొత్త భవనం అందడం, తాను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్లాండ్ ఫార్మా మేనేజింగ్ ట్రస్టీ రఘురామన్, డీఐఈఓ కిషన్, ఇంటర్మీడియట్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ యాదగిరి, కాలేజీ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, ఇతర అధ్యాపక సిబ్బంది, కంటోన్మెంట్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జయప్రకాష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అర్వింద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మురళీ ముదిరాజ్, ఇతర స్థానిక కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్ల బెల్లం పటిక పట్టివేత




**-సిఐ మచ్చశివకుమార్...**

**హనుమకొండ జూన్ 27(మనవార్త ప్రతినిధి):**గుడుంబా తయారీకి ఉపయోగపడే నల్ల బెల్లం పటికను అక్రమంగా మహారాష్ట్ర నుండి తరలిస్తున్న వ్యక్తిని హనుమకొండ బస్టాండ్ ఆవరణ లో అదుపులోకి తీసుకోవడం జరిగింది.గూడూరు మండలం ఇప్పల తండాకు చెందిన ధరావత్ లచ్చిరామ్ అనే అతను అక్రమంగా గుడుంబా తయారు చేస్తూ తన ఊర్లో అమ్ముతున్నాడు అదే క్రమంలో శుక్రవారం ఉదయం మహారాష్ట్ర నుండి పదివేల రూపాయల విలువ గల నల్ల బెల్లం మరియు పట్టికను తరలిస్తుండగా హనుమకొండ పోలీస్ వారు పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది ఇతని పట్టుకున్న ఎస్సై కిషోర్, ఏఎస్ఐ రఘునారెడ్డి, కానిస్టేబుల్ కరుణాకర్ ని సిఐ అభినందించారు

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వెంటనే ప్రారంభించాలి



**-ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తో చిరు వ్యాపారులకు ఉపయోగం...**

**-బిఆర్ఎన్ మండల పార్టీ టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ సమీకృత మార్కెట్ ను వెంటనే ప్రారంభించి వ్యాపారం చేసుకునే వారికి ఉపయోగంలోకి తీసుకురావాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం రోజు ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న సమీకృత మార్కెట్ ను సందర్శించడం జరిగిందని..స్థానిక వ్యాపారస్తుల కోసం గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించడం జరిగింది. ఎన్నికల నోటిఫికేషన్ రాగానే అట్టి నిర్మాణాన్ని పెండింగ్ లో పెట్టి పూర్తి చేయలేకపోవడం వల్ల ఉపయోగం లోకి రాలేదన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయకుండా దానిని ఉపయోగంలోకి తీసుకు రాకుండా జాప్యం చేస్తుందన్నారు. చాలా మంది చిరు వ్యాపారస్తులు రోడ్లమీద , వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని..జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఉన్న ఉపయోగం లేకపోవడం పాలక ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనంగా కనిపిస్తున్నదన్నారు. ఇతర నియోజకవర్గ కేంద్రాల్లో ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు ప్రారంభించి ఉపయోగంలోకి తీసుకురావడం జరిగిందని , జిల్లా కేంద్రంలో ఉన్న మార్కెట్ ను ప్రారంభించడానికి నాయకులకు ఎదురవుతున్న ఇబ్బందులు ఏమిటని ఆయన ప్రశ్నించారు. వెంటనే స్థానిక శాసనసభ్యులు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రారంభించి ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పేదలకు ఒక వరం లాంటిది...



**-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్...**

**నార్సింగి జూన్ 27(మన వార్త ప్రతినిధి నరేందర్)**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడపడుచులకు ఒక వరం అని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదిక లో స్థానిక తహశీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ హాజరయ్యారు. మండలంలోని శంఖాపూర్ 4, జప్తి శివునూర్ 4, శేరిపల్లి 2 మొత్తం పదిమంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ పది సంవత్సరాల లో జరగనీ అభివృద్ధిని 18 నెలలలోనే చేసి చూపించడం జరిగిందని, కాంగ్రెస్ హయాం లో రాష్ట్రం అభివృద్ధి లో దూసుకు పోతోందని అన్నారు. మెదక్ నియోజకవర్గన్నీ అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరుగుతుందని, నార్సింగి, శంకరంపేట్ మండలాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్లే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ ఆనంద్, ఐకేపీ ఏపీఎం అశోక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రవి కుమార్, టిపిసిసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కేశవులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, టెలికాం బోర్డు మాజీ సభ్యుడు అంచనూరి రాజేష్, చిన్న శంకరంపేట మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు స్వప్న, పార్టీ నాయకులు చాంద్ పాషా,రుక్ముద్దీన్, చందూ యాదవ్, జహీర్, భరత్, లక్ష్మీ నరసింహులు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## తీహార్ జైలులో చిప్ప కూడు తిన్నా బుద్ధి రాలేదా



**-చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత కవితకు లేదు...**

**-టి.టిడిపి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్...**

**పెబ్బేరు.జూన్ 27(మన వార్త ప్రతినిధి శివరాజు)**

భారత దేశంలో ఒక పరిపాలనా దక్షులడిగా పేరు గాంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి తెలంగాణ జాగృతి మహిళా నాయకురాలు కవితకు లేదని టీ టీడీపి రామన్ గౌడ్ విమర్శించారు.బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ మాట్లాడిన కవిత వ్యాఖ్యలపై రామన్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో నెలల తరబడి చిప్పకూడు తిన్న కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విమర్శలకు దిగడం అవివేకం అన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని, రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనా శక్తిని అందిస్తూ, రాష్ట్రం జలస్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ, ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలన్నారు. దీనిపై అర్ధవంతమైన చర్చ జరగాలని రామన్ గౌడ్ కోరారు. ఇవేమి పట్టించుకోకుండా మనది మంగళవారం..మందిది సోమవారం అన్నట్లు బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు గాడి తప్పుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర పర్యటనలో ఆనాడు చేసిన వాగ్దానాలు హామీలు మరిచిపోయారా ? అని వాటికి సంబంధించిన మీడియా క్లిప్పింగ్స్ తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్



**-రామాయంపేట...**

**జూన్ 27 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా 19 కోట్ల రూపాయల కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు అన్నారు మెదక్ నియోజకవర్గం రామయంపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ .రామాయంపేట మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 83 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట మండలంతోపాటు మెదక్ నియోజకవర్గాన్ని రాబోయే కాలంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గం లో 19 కోట్ల పైన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందించడం జరిగిందని, పది సంవత్సరాల లో జరగని అభివృద్ధిని 18 నెలల్లోనే చేసి చూపించడం జరిగిందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో రామాయంపేట తహసిల్దార్ రజనీకుమారి, స్థానిక సీఐ వెంకటరాజా గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, టిపిసిసి రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాతారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు హాలో గజవాడ నాగరాజు, దేమే యాదగిరి, సుందర్ సింగ్, మాజీ ఎంపీటీసీ నాగులు, అల్లాడి వెంకటేష్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ అధికారులు సిబ్బందితో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం




**-వార్డు అధికారులు తమ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలి...**

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వార్డు అధికారులందరూ తమ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం రోజున భువనగిరి పురపాలక సంఘ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మున్సిపల్ అధికారులతో , సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా వార్డు అధికారులు అందరూ వారి యొక్క ఉద్యోగ బాధ్యతలను వివరిస్తూ వారికి దిశా నిర్దేశం చేశారు. వార్డులలో సిబ్బంది పేరు వారి ఫోన్ నెంబర్ తో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. వార్డు అధికారి కార్యాలయంలో ఉండ కుండా వార్డులో తప్పకుండా ఉండాలన్నారు. వార్డు అధికారి తప్పనిసరిగా ప్రతిరోజు వార్డుల యందు ఉదయం మరియు సాయంత్రం సందర్శించాలని , ప్రజలకు ప్రతినిత్యం అందు బాటులో ఉండాలని , ప్రతి వార్డు యందు వార్డు కార్యాలయం ఏర్పాటు చేయాలని , ప్రజలకు ఏ సమస్య వచ్చినా అనగా నీటి సమస్య , వీధిలైట్ల సమస్య , శానిటేషన్ సమస్య , మరణ లేదా జనన ధ్రువీకరణ పత్రాల కొరకు , ఇంటి పన్ను విధింపు , మ్యుటేషన్ , భవన నిర్మాణం అనుమతులు , వృత్తి వ్యాపార లైసెన్సులు , వాణిజ్య పరమైన పన్నులు , ఆస్తిపన్ను , నీటిపన్ను ఇతర పన్ను వసూళ్లు మొదలగు పనులన్నీ కూడా వార్డు అధికారి అందుబాటులో ఉండి..ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి వార్డులో ఆర్.పి లు తిరుగుతూ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి వార్డుల వారీగా నిర్మాణ పురోగతిపై సమీక్షించడం జరిగింది. ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం , తహసిల్దార్ అంజిరెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , రెవెన్యూ అధికారి , టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ , మున్సిపల్ సిబ్బంది , రిసోర్స్ పర్సన్స్ , తదితరులు పాల్గొన్నారు.మున్సిపల్ అధికారులు సిబ్బందితో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం...

## ఇల్లందు సి ఐ బత్తుల సత్యనారాయణ సస్పెన్షన్ ను వెంటనే ఎత్తివేయాలి



**-కురిమెళ్ళ శంకర్ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 27జూన్ ( మన వార్త ప్రతినిధి)**

భర్త చేతిలో మోసపోయిన ఒక ఆడబిడ్డ కు న్యాయం చేయాలని భావించి, తన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భర్త బంధువులను కౌన్సిలింగ్ కు పిలిస్తే కౌన్సిలింగ్ కు వచ్చిన వారిపట్ల దురుసుగా ప్రవర్తించారని ఎటువంటి ఆధారాలు లేకుండా, ఏ చిన్న ఆరోపణలు లేకుండా లినిజాయితీ గల ఇల్లందు సీఐ గారిని సస్పెండ్ చేయడం చాలా దారుణం అని బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ స్పష్టం చేశారు.న్యాయం కోసం ఆశ్రయించే మహిళల పట్ల పోలీసు ఉన్నతాధికారులకు మోసపోయిన మహిళకు న్యాయం చేయకపోగా ఒక మోసగాడిని సపోర్ట్ చేస్తున్న పోలీసు ఉన్నతాధికారులు. భద్రాద్రి జిల్లాలో కేసుల విషయంలో మహిళాల విషయంలో ఎక్కడ పొరపాటు చేసిన దాఖలాలు లేవని, ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్ గల వ్యక్తి అని,ఆయన మీద ఉన్న సస్పెన్షన్ ఎంత మాత్రం సరి కాదని కావాలని బీసీ ఎస్సీ ఎస్టీ అధికారులపై ఒత్తిడిని తీసుకొచ్చి సస్పెన్షన్ చేయడాన్ని ఖండిస్తూ వెంటనే సస్పెన్స్ ఎత్తివేయాలి అని డిమాండ్ చేశారు

## నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి జూన్ 27 (వాన వార్త ప్రతినిధి)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శనగర్, ప్రశాంతినగర్, బాపునగర్ లలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. సీసీ రోడ్డు పనులను పరిశీలించడంతో పాటు స్థానికంగా పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్ లో డ్రైనేజ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించమని బస్తీలలో డ్రైనేజీ సమస్య ఉన్న చోట ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిష్కరించాలని, ఆ తర్వాతే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు,కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీసి రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెలుకురావాలని అధికారులకు సూచించారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, ఆదర్శ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, అడ్వకేట్ శ్రీనివాస్, నర్సింహారెడ్డి, రమేష్, అశోక్, పవన్ దుర్గా మాత టెంపుల్ కమిటీ మెంబర్స్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం...



**-క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు...**

**ఇల్లంతకుంట జూన్ 27 (మన వార్త ప్రతినిధి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పల్లె దవాఖాన ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహనను 2025 సంవత్సరం చివరి నాటికి మన దేశం నుండి క్షయ వాదిని నిర్మూలించడం లక్ష్యంగా ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గాలిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కట్ట రమేష్ మాట్లాడుతూ బీపీ,షుగర్,క్యాన్సర్,దీర్ఘకాళికా వ్యాధులు,మద్యపానం,పొగ తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నాయని,క్షయ లక్షణాలు రెండు వారలకు మించి దగ్గు జ్వరం,ఆకలి లేకపోవడం,రాత్రిపూట చెమటలు పట్టడం,బరువు తగ్గడం వున్నవారు,తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు.శుక్రవారం రోజున గాలిపల్లి పల్లె దవాఖాన ఆధ్వర్యంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ నిర్వహించిన కార్యక్రమంలో 96 మందికి పైగా టీబి స్క్రీనింగ్ చేశామని అందులో 22 మంది అనుమానితుల నుండి తెమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించమన్నారు.14 మంది లక్షణాలు ఉన్న వాళ్ళని ఎక్సరే వేములవాడ ఏరియా హాస్పిటల్ కి తీసుకువెళ్లామన్నారు.అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికీ 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు,మందులు ఇస్తామన్నారు.అలాగే నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్థులకు నెలకి 1000 రూపాయలు పావష్టికహారం కోసం ఇవ్వనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాలిపల్లి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్,పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేష్, సీనియర్ టీవీ ట్రీట్మెంట్ సూపర్వైజర్ జేత్య,ఎంఎల్ హెచ్ పి నవనీత,సూపర్వైజర్ జవహర్,శోభా రాణి,ఏఎన్ఎమ్ కవిత,ఆశ వర్కర్లు,వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధ కార్మికుల ముందస్తు అరెస్టులు...



**నిజాంపేట జూన్ 27 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేటమండల కేంద్రంలో శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ హైదరాబాద్ సెక్రటరియేట్ వెళ్తున్న కార్మికులను ముందస్తు అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఆషాఢ మాసంలో సాధారణ భక్తుల రద్దీ..



**వేములవాడ , జూన్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా లో ఆషాఢ మాసం శుక్రవారం సందర్భంగా భక్తుల రద్దీ కనిపించింది. సాధారణ సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడె మొక్కులు చెల్లించి, తమ కోరికలు తీరాలని కోరుకుంటూ రాజన్నను స్మరించారు.

## దీక్ష భూమి కొత్తపల్లి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలి



**జైనూర్ జూన్ 27 ( మన వార్త )** ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లా, నార్నూర్ మండలంలో ఉన్న ఒక ప్రముఖ బంజారా పుణ్యక్షేత్రం. సంత్ సేవలాల్ మహారాజ్ భక్తులకు ఎంతో ముఖ్యమైన ప్రదేశం. ఇక్కడ సంత్ దీక్షగురు శ్రీ ప్రేమ్ సింగ్ మహారాజ్ జగత్ జనని జగదాంబ దేవి భక్తుడుగా పూజలందుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఇక్కడ బంజారా భక్తులు పెద్ద సంఖ్యలో గుమిగూడి, వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు దీక్ష భూమి కొత్తపల్లి బంజారా గురువు శ్రీ రామారావు మహారాజ్ పేరు పై ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలు కేటాయించాలని లంబాడీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ గణపతి నాయక్ జిల్లా నాయకులు రామదాస్ జైనూర్ లంబాడీ ఐక్యవేదిక అధ్యక్షుడు ధర్మేందర్ పవార్ పితా నాయక్ డిమాండ్ చేశారు శుక్రవారం ఆయన జైనూర్ విలేకరులతో మాట్లాడారు దీక్ష భూమి కొత్తపల్లి అభివృద్ధికి ప్రభుత్వం 10 కోట్లు మంజూరు చేయాలన్నారు జాతీ కేంద్రంగాఆఆయ బంజారా దీక్ష భూమి కొత్తపల్లి ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి,కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ , జూన్ 27 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ అర్బన్, పట్టణ పరిదిలో అర్హులైన 76 మంది లబ్ధదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ ,18 లక్షల 80 వేల విలువ గల 54 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల శుభ్రత పాటించాలి...



**– మదనాపురం డాక్టర్ భవాని రెడ్డి..**
**దేవరకద్ర ప్రతినిధి,జూన్27(మన వార్త జి.రవికుమార్)**
ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మదనాపురం డాక్టర్ భవాని రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు ఫ్రైడే డ్రైడేలో భాగంగా మదనాపురం మండలం దంతనూర్ గ్రామంలో మండల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ భవానిరెడ్డి అద్వర్యంలో ఏఎంఒ శ్రీనివాస్జీ,జిల్లా ఏఎల్ఓ టీమ్ సభ్యులు కలిసి గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించారు.ఈ సందర్భంగా డా” భవానీ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరంలో కొంతమంది జ్వరాలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని,ఈ సంవత్సరం అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా దోమలు ఈగలు,పెరిగే నీటి నిలువలను తొలగించుకొని , ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.వర్షా కాలంలో డెంగ్యూ,చికున్ గున్యా,మలేరియా ఫైలేరియా,మెదడువాపును కలుగజేసి దోమల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అస్సిస్టెంట్లు, ఏఎన్ఏం,ఆశా కార్యకర్తలు,అంగన్ వాడి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రాచాలపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి...



**దేవరకద్ర ప్రతినిధి,జూన్27(మన వార్త జి.రవికుమార్)**
బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ పై దాడి చేసిన వ్యక్తులపై వెంటనే అరెస్టు చేయాలని బిసి పొలిటికల్ జేఏసీ మదనాపురం మండల అధ్యక్షులు బి.మహేందర్ నాయుడు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ పై దాడి ఖండిస్తూ దుండగులు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని అన్నారు.బీసీల కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు చేస్తూ ప్రజా సమస్యల తన సమస్యలుగా భావిస్తూ జిల్లాలనే కాకుండా రాష్ట్రస్థాయిలో కూడా అన్ని సమస్యలు పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నటువంటి బీసీల ముద్దుబిడ్డ యుగంధర్ అని తెలిపారు.దుండగులను 24 గంటల్లో అరెస్టు చేయాలేని పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అన్ని బీసీ సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కోరారు.దమ్ము ధైర్యం ఉంటే ముందు వచ్చి ఎదుర్కోవాలి అంతేగాని పిరికిపందల వచ్చి దాడి చేస్తే భయపెడితే భయపడే వ్యక్తి కాదని ఆరోపించారు.ఎన్ని సమస్యలు ఎదురైన ప్రజల కోసం ప్రశ్నిస్తూనే వారికి న్యాయం చేసే వరకు పోరాడుతాడని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ...



**నిజాంపేట జూన్ 27 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేటమండల పరిధిలోని కాసింపూర్ గ్రామానికి చెందిన ధరావత్ లక్ష్మి, కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి హౌసింగ్ ఏఈ సంధ్య, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు లౌద్య రామచందర్ నాయక్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు రాజు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల అలంకరణలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 27 (మన వార్త ప్రతినిధి)**
సుజాత నగర్భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామంలో తిప్పయ పిల్లల ఓణిల ఫంక్షన్ కి విచ్చేసి పిల్లల్ని ఆశీర్వదించారు,ఈనాటి పిల్లలే రేపటి భవిష్యత్తు అని వారు కొనియాడారు రాబోవు రోజుల్లో వీళ్లు ఉన్నత చదువులు చదవడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని బాల్యంలో విద్యను చిదిమి వేయొద్దని హితోపదేశం చేసి చిన్నారులను ఆశీర్వదించారు అనంతరం కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించిన కొత్తగూడెం శాసన సభసభ్యులు కూనంనేని సాంబశివరావు సుజాతనగర్ మండల కార్యదర్శి దాస్రు నేరెళ్ల రమేష్ మూడు గణేశ్ సుజాతనగర్ సబ్ ఇన్స్పెక్టర్ రమాదేవి ఇతరులు ఉన్నారు.

## విమర్శించే అర్హత రసమయికి లేదు




**ఇల్లంతకుంట జూన్27( మన వార్త ప్రతినిధి)**
ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో విమర్శించే అర్హత బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు లేదని ఇల్లంతకుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పుష్పలత అన్నారు.స్థానిక బస్టాండ్ వద్ద ఇందిరమ్మ లబ్ధిదారుల నిరసన ప్రదర్శన అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేని రసమయికి ఇందిరమ్మ ఇళ్ల పథకం గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదని వారు ప్రశ్నించారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నాయని, సొంతింటి కల సాకారమవుతున్న వేళ లబ్ధిదారుల్లో సంతోషాన్ని లేకుండా చేయడం రసమయికి తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపైన, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపైన అసత్యపు ఆరోపణలు చేస్తే ఊర్కోబోమని వారు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసి తీరుతుందని వారు స్పష్టం చేశారు. ఇప్పటికే ఆరు గ్యారెంటీ హామీలను ప్రాధాన్యతా క్రమంలో అమలు చేస్తున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. హామీల అమలు విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తోపాటు ఆ పార్టీ నాయకులు చేస్తున్న విషప్రచారాలను ఎవరూ నమ్మవద్దనిఅన్నారు.

## అల్వాల్ టెంపుల్ లో జగన్నాథ రథయాత్ర పాల్గొన్న మర్రి రాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 27 జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ లోని పురాతనమైన శ్రీ జగదీష్ మందిర్ వద్ద పూరీ జగన్నాథుని రథయాత్ర మహా హారతి కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై, రథయాత్రను ప్రారంభించారు.పూరీలో జరిగే జగన్నాథ రథయాత్రను ఆదర్శంగా తీసుకుని, అదే భక్తిశ్రద్ధతో ఈ ఉత్సవాన్ని అల్వాల్ టెంపుల్ లో నిర్వహించారు. పూరీ రథయాత్రలో జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రల రథాలను గుండిచా ఆలయానికి తొమ్మిది రోజులపాటు ఊరేగిస్తారు. వేలాది మంది భక్తులు రథాలను లాగుతూ తమ భక్తిని చాటుకుంటారు. అలాంటి ఉత్సాహమే అల్వాల్‌లోనూ కనిపించింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సూరజ్ సింగ్, గోపాల్ సింగ్, కిషోర్ సింగ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత, రాము యాదవ్, ఏకే మురుగేష్, జీకే హనుమంతరావు, లడ్డు నరేందర్ రెడ్డి, జేఏసీ సురేందర్ రెడ్డి, ఢిల్లీ పరమేష్, హేమంత్ పటేల్, వంశీ, రాజశేఖర్ రెడ్డి, శివ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**మల్యాల, జూన్ 27(మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండలంలోని పలువురు లబ్ధిదారులకు స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం కల్యాణలక్ష్మి, షాది ముభరక్ చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని 66 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 66,07,656 ల విలువ గల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి, వెల్మ లక్ష్మారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యశంకర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగారెడ్డి, తొట్లా చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ ఎమ్మార్పీఎస్ టి హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా



**గాదె మహిపాల్ భీమారం జూన్ 27(మనవార్త ప్రతినిధి):** రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ టి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం భీమారం 55 డివిజన్ ప్రాంతానికి చెందిన గాదె మహిపాల్ మాదిగ ని హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా మరియు ఉపాధ్యక్షులుగా రామగిరి మనోజ్ తేజ మాదిగ ని నియమిస్తూ వినతి పత్రం జారీ చెయ్యడం జరిగింది గాదేమహిపాల్ మాదిగ మాట్లాడుతూ నాపై నమ్మకం తో ఈ ఈ కీలకమైన జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు జాతిరీత్య ప్రయోజనాలకోరకు ముందుకు సాగుతూ అలాగే జులై 7న ఒంగోలులో జరిగే 31 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాదిగ మహా మేళా విజయప్రదం చెయ్యడం కొరకు నావంతు కృషి చూపుతానాని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధానకార్యదర్శి జేరిపోతుల విల్సన్, మాదిగ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి ఎడ్ల ఉపేందర్ మాదిగ, కాజీపేట మండల అధ్యక్షుడు కాళేశ్వరం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## మాన్యశ్రీ బోజ్జా తారకం 86వ జయంతి వేడుకలు ఘనంగా



**గంభీరావుపేట. జూన్ 27 మన వార్త ప్రతినిధి.** నిర్వహించడం జరిగింది జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో జై భీమ్ చౌరస్తా దగ్గరగంభీరావుపేట లో 27/06/2025 శుక్రవారం..సామాజిక న్యాయం కోసం.నిరుపేదలకు న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు మాన్యశ్రీ బోజ్జా తారకం అని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు న్యాయం కోసం పోరాడారు. అంతే కాదు సుప్రీం కోర్టు. హైకోర్టు న్యాయవాదిగా పని చేసి న్యాయ వ్యవస్థలో నిరుపేదలకు న్యాయం కోసం పోరాడారు అని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి న్యాయం కోసం పోరాడారు. బోజ్జా తారకం అలోచనలు. కుల సంఘాల నాయకులు పనిచేయాలని సూచించారు. జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ నాయకులు రెడ్డి మల్ల రాజనర్స్ దోసల విజయ్ కుమార్ దోసల ఉపేంద్ర తోడేటీ సుదర్శన్ ఏడ పోయిన ప్రభాకర్ బాలయ్య దోసల రాజనర్స్ దోసల రామచంద్రం పిట్ల రఘు దోసల శంకర్ బరిగేల అభిలాష్ జీవన్ దాసరి చంద్రం దోసల గోపాల్ కత్తిరి సతిష్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ రైస్ పట్టివేత



**గంభీరావుపేట. జూన్ 27 మన వార్త ప్రతినిధి.** తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు సరఫరా చేస్తున్న పీడీఎస్ రైసును ప్రజల వద్ద నుండి తక్కువ ధరకు కొనుక్కొని ఎక్కువ దొరకు రైస్ మిల్లులో అమ్ముతున్న భూక్య నరేందర్ మోతిరాం మరియు బానోతు మోహన్ రవీందర్ ఇద్దరి గ్రామం భవానిపేట, మండలం మాచారెడ్డి, కామారెడ్డి జిల్లా వీరు ముస్తఫా నగర్ గంభీరావుపేట్ గ్రామాల్లో తిరుగుతూ ప్రజల వద్ద నుండి టీవీఎస్ ఎక్సెల్ పై సంచుల్లో తీసుకొని కామారెడ్డికి ఎక్కువ ధరకు అమ్మటానికి పిడిఎస్ రైస్ తీసుకు వెళుతుండగా ముస్తఫా నగర్ శివారులో ఈరోజు అనగా తేదీ 27.06.2025 రోజున ఉదయం 10 గంటలకు ఏ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి పోలీస్ కానిస్టేబుల్స్ శీను, కరీం వీరిని టీవీఎస్ఎక్సెల్ రెండు మరియు ఐదు క్వింటాళ్ల పిడి ఎస్ రైస్ ( మొత్తం సరఫరా చేసిన ప్రజా పంపిణీ బియ్యం ) తో యుక్తంగా పట్టుకొని ఎస్సై కేసు నమోదు చేసి అనంతరం వీరిద్దరిని రిమాండ్ చేయడం జరిగింది

## రహదారుల భద్రతపై అధికారులు తనిఖీలు నిర్వహించాలి




**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**-హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత పై సమీక్షా సమావేశం...**

**హనుమకొండ జూన్ 27(మనవార్త ప్రతినిధి):** రహదారుల భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆర్ అండ్ బి,పోలీస్, జాతీయ రహదారులు,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రతపై రోడ్లు,భవనాలు, పోలీస్,జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సంబంధిత శాఖలు రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులు,రాష్ట్ర రహదారుల్లో రద్దీ ప్రాంతాలు, ప్రమాదకర ప్రాంతాలు,క్రిటికల్ జంక్షన్స్ లను గుర్తించి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.కటాక్షపూర్ వద్ద నిర్మాణంలో జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు రేడియం తో కూడిన సైన్ బోర్డులు,బ్లింకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ఆ జాబితాను అందజేయాలన్నారు.ప్రమాదాల నివారణకు మూతలు లేని,నిర్మాణ పనులు జరుగుతున్న చోట్ల,మ్యాన్ హోల్స్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.పలువురు అధికారులు సూచించిన అంశాలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవేస్ ఈఈ మనోహర్, హనుమకొండ,పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ, అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు,రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రహదారుల భద్రతపై అధికారులు తనిఖీలు నిర్వహించాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్..**

**-హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత పై సమీక్షా సమావేశం...**

**హనుమకొండ జూన్ 27(మనవార్త ప్రతినిధి):** రహదారుల భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆర్ అండ్ బి,పోలీస్, జాతీయ రహదారులు,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రతపై రోడ్లు,భవనాలు, పోలీస్,జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సంబంధిత శాఖలు రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవేస్ ఈఈ మనోహర్, హనుమకొండ,పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ, అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు,రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన దేవన్న పేట యేసు తిరు హృదయ దేవాలయ పండుగ



**హసన్ పర్తి జూన్27(మనవార్త ప్రతినిధి):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలోని దేవన్న పేట లో యేసు తిరు హృదయ దేవాలయ పండుగ ఘనంగా జరిగింది. వడ్డేపల్లి విచారణ కు చెందిన ఈ ఆలయ విచారణ గురువు ఫాదర్ గంగారపు నవీన్ అధ్యక్షత వహించారు. ఈ పండుగ కార్యక్రమానికి వరంగల్ పీఠ పాలనాధికారి దుగ్గంపూడి విజయపల్ రెడ్డి హాజరయ్యారు. ఈ పాలనాధికారికి మహిళలు హారతులు ఇచ్చి కోలాటం తో బ్యాండ్ భాజాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పాలనాధికరి ప్రత్యేక ప్రార్థనలు చేసి పూజ సమర్పించారు.అప్పటి విచారణ గురువు ఈ గ్రామ ఆలయానికి యేసు తిరు హృదయ అను మంచి పేరు పెట్టారన్నారు. దేవుడు ప్రేమ స్వరూపుడని మనలను నిత్యము ప్రేమించే దేవుడని ఖండించే వాడు కాదని దేవుని వాక్యం ప్రకారం మనం జీవించాలని బోధించారు.ఈ పండుగ పూజ లో దేవన్న పేట సంఘ ఉపదేశి,మరియు సంఘా పెద్దలు,ఇతర గ్రామాల సంఘ పెద్దలు గురువులు,కన్యాస్త్రీలు, విశ్వాసులు,యువతీ యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం అందరూ సమిష్టి భోజనం చేశారు.

# లయన్స్ క్లబ్ కార్యదర్శిగా చౌడమల్ల వీరస్వామి ఎన్నిక



**శంకరపట్నం:జూన్27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామ మాజీ సర్పంచ్,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ప్రముఖ న్యాయవాది చౌడమల్ల వీరస్వామి కరీంనగర్ పట్టణంలోని భగత్ నగర్ కాలనీ లయన్స్ క్లబ్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టణంలోని బృందావన్ గార్డెన్ లో శుక్రవారం లయన్స్ క్లబ్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో అధ్యక్షులుగా శ్రీగిరి శ్రీనివాస్,కార్యదర్శిగా చౌడమల్ల వీరస్వామి,కోశాధికారిగా మామిడాల రమణను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన చౌడమల్ల వీరస్వామికి శంకరపట్నం మండలంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# ఆర్గనైజ్డ్ క్రైమ్స్ పై దృష్టి పెట్టండి



**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్..**

**హనుమకొండ జూన్ 27(మనవార్త ప్రతినిధి):** ఆర్గనైజ్ క్రైమ్స్ కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితి వదలొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ టాస్క్ ఫోర్స్ పోలీసులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ శుక్రవారం టాస్క్ ఫోర్స్ కార్యాలయాన్ని తొలి సారిగా సందర్శించారు.టాస్క్ ఫోర్స్ కార్యాలయమునకు చేరుకున్న సీపీకి టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీ మొదటగా టాస్క్ ఫోర్స్ కార్యాలయం పరిసరాలను పరిశీలించిన అనంతరం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు టాస్క్ ఫోర్స్ అధికారులు ఎలాంటి విధులు నిర్వహిస్తున్నారు.. ఇప్పటికి వరకు ఎలాంటి నేరగాళ్ళ పట్టుకున్నారు మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చట్టావ్యతిరేక చర్యలకు పాల్పడే వ్యక్తుల సమాచారం కోసం బలమైన ఇన్ఫార్మర్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించాలని. టాస్క్ ఫోర్స్ లో క్వాలిటీ వర్క్ కావాలని, నేరానికి సంబందించి మూలలకు వెళ్ళి నేరస్తులను పట్టుకోవాలని,తప్పుడు చర్యలకు పాల్పడితే టాస్క్ ఫోర్స్ పోలీసులకు పట్టుబడుతామని నేరస్థులకు భయం కలిగిస్తూనే ప్రజలకు టాస్క్ ఫోర్స్ పోలీసులపై నమ్మకం, గౌరవాన్ని పెంపోందించాలని,అలాగే టాస్క్ ఫోర్స్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరించవద్దని అలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం...



**నిజాంపేట జూన్ 27 (మన వార్త ప్రతినిధి నరేందర్)** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్(కె)గ్రామానికి చెందిన కుక్కుదు ఎల్లవ్వ కు 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కాగా శుక్రవారం గ్రామ కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి చెక్కు ను అందించారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసరాజేశం, మధుసూదన్ రెడ్డి, భాస్కర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘ భవనా నిర్మాణానికి సిమెంటు ఇచ్చిన ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ అధినేత



**జూన్ 27 మన వార్త ప్రతినిధి** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో ఎడవెల్లి ముదిరాజ్ సంఘం భవనానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారాముదిరాజ్ సంఘం భావన నిర్మాణం లో భాగంలో ఉప్పల చారిటబుల్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఈరోజ ఇప్పించడం జరిగింది. ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నల్లపూరం శ్రీనివాస్ రెడ్డి, ఎడవెల్లి ముద్రాజ్ సంఘం లింగయ్య, లక్ష్మమ్మ, అంజయ్య, శీను, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



**వెంకటాపురం జూన్ 27 మనవార్త** ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం గ్రామంలో గత కొంత కాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న బంధం లక్ష్మయ్య (65 ) ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు.బంధం లక్ష్మయ్య ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న ములుగు జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మాంచెర్ల నాగేశ్వరావు, వెంకటాపురం మండలం జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యదర్శి బట్ట నాగేందర్ ఆర్థికంగా సహాయం చేయాలని తెలుసుకొనీ నిరుపేద కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు సాయంగా బంధం లక్ష్మయ్య కు వైద్య ఖర్చుల నిమిత్తం 4 వేల రూపాయలు అందజేసి మనవత్వం చూపారు. ప్రతిఒక్కరు నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్, కొక్కురి రాజు,కుంజా నరేందర్. మాటూరి వెంకటేశ్వర్లు. మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సోలం సతీష్, బంద రాములు,పొనగంటి కృష్ణారావు, కుంట రఘుబాబు,పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు, గుండారపు కృష్ణ, మంచర్ల సాంబం, కుంట సంపత్,ఎక్కిపోయిన సాయికిరణ్, దర్రాజు కృష్ణమూర్తి, బట్ట పురుషోత్తం, కుంట రఘుబాబు. పోడెం సురేష్. బంద శ్రీకాంత్, మునిగల సోమరాజు, గుమ్మెల్ల పురుషోత్తం,గ్రామస్తులు పాల్గొని అభినందించారు.

# గొడుగు తిరుపతికి సన్మానం...



**ఇల్లంతకుంట జూన్ 27 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంచార్జిగాచైర్మన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గొడుగు తిరుపతిని రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిషరీష్ చైర్మన్ చొప్పరి రామ చంద్రం శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

## మంత్రిని కలిసిన బేడ బుడగ జంగం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారీ, జూన్ 27, మనవార్త.** ధర్మపురి శాసనసభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ,వికలాంగుల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సంధర్భంగా బంజారాహిల్స్ మినిస్టర్ కోటర్స్ లో బేడ బుడగ జంగం నాయకులు కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. బేడ బుడగ జంగం జేఏసీ చైర్మన్ తూర్పాటి హనుమంతు, జేఏసీ గౌరవా చైర్మన్ తూర్పాటి జగదీశ్వర్, జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గగనం శేఖర్, జేఏసీ కోశాధికారి తూర్పాటి శ్రీనివాసులు, జేఏసీ సోషల్ మీడియా అధ్యక్షులు సోషల్ మీడియా అధ్యక్షులు దూపం అంజనేయులు, బి జె హెచ్ పి ఎస్ కోశాధికారి తూర్పాటి చిన్న కోటయ్య, బి జె హెచ్ పి ఎస్ ఉపాధ్యక్షులు మిరియాల తిరుపతయ్య, బి జె హెచ్ పి ఎస్ కార్యదర్శి గగనం రాజు, తూర్పాటి జంగయ్య, మంత్రివర్గంలో చోటు కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో బేడ బుడగ జంగాలకు ఒక ఎకరం పొలం కమిటీ హాల్ కు ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు.

# లారీని ఢీకొని వ్యక్తి మృతి



**జహీరాబాద్, జూన్ 27 (మాన వార్త):** జహీరాబాద్ పురపాలక సంఘం పరిది పస్తా పూర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై లారీని ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పస్థాపూర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై కెఎ56 3468 నంబరు గల లారీ నీ డ్రైవర్ సంజీవ్ ముఖేంద్ర జాదవ్ నిర్లక్ష్యంగా ఎలాంటి డ్రైవింగ్ సూచనలు పాటించకుండా ఆపడంతో వెనుక నుండి వస్తున్న టీఎస్15 ఈవై 1138 నంబరు గల హోండా యాక్టివా ద్విచక్రవాహనం నడుపుతున్న మహేష్ అనే వ్యక్తి లారీని ఢీకొన్నాడు. మహేష్ కు బలమైన గాయాలు కావడంతో స్థానిక జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మెరుగైన వైద్యం కొరకు సంగారెడ్డి ఆసుపత్రికి పంపారు. సంగారెడ్డిలో వైద్యులు క్షతగాత్రుడిని పరిశీలించి చనిపోయినట్లు నిర్ధారించారు. పుణ్యమ్మ భర్త మహిపాల్ పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ పేర్కొన్నారు. వాహనాలకు యాంత్రికంగా ఎలాంటి సమస్య ఉన్నప్పటికీ వాహనాలను ఫ్లైఓవర్ బ్రిడ్జి పై ఆపరాదని, సర్వీసు రోడ్డు పై నిలుపాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించిన వాహన చోదకుల పై చట్ట రీత్యా చర్యలు తీసుకోబడునని ఎస్ఐ హెచ్చరించారు.

## టిఎఫ్ టియూ జిల్లా 2వ మహాసభను విజయవంతం చేయండి



**–ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్...**

**పెబ్బేరు. జూన్ 27 (మన వార్త ప్రతినిధి)**

పెబ్బేర్ మున్సిపాలిటీ మార్కెట్ యార్డ్ లో టి ఎఫ్ టి యు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కావలి గోవింద్ న్యాయవాది,గౌరవ కార్యదర్శి,విఆర్ఏ అసోసియేషన్, చలో పెబ్బేర్ జులై 2సహారా ఫంక్షన్ హాల్ లో టిఎఫ్ టి యు మహాసభను అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని శుక్రవారం సాయంత్రం మార్కెట్ యార్డ్ లో టిఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా2వ మహాసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎఫ్ టి యు ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖలీల్,టిఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగన్న, టిఎఫ్ టి యు రాష్ట్ర గట్టన్న, పెబ్బేర్ శ్రీను,జయన్న, కురుమన్న,కురుమూర్తి, వెంకటేష్,సత్తి,తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు ఇస్తారా... లేక చావమంటారా...



**–మన ఊరు మన బడి కాంట్రాక్టర్ల ఆవేదన...**

**పెబ్బేరు జూన్27 (మన వార్త ప్రతినిధి)**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మన ఊరు మన బడి పనులు చేసిన కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్ లో ఉండడంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మన ఊరు మన బడి కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని పెబ్బేరు పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించి వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మన బడి పథకంలో భాగంగా పనులు పూర్తి చేసి రెండు సంవత్సరాలు గడచిన బిల్లులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల అభివృద్ధితోనే గ్రామాల భవిష్యత్తు బాగుంటుందనే సదుద్దేశంతో బంగారం అమ్మి,అప్పులు చేసి పనులు పూర్తి చేస్తే ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వొచ్చాక అమ్మ ఆదర్శ పాఠశాలల పథకంలో భాగంగా చేపట్టిన పనులకు బిల్లులు చెల్లిస్తున్నారు కానీ తమ బిల్లులు మాత్రం చెల్లించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోవర్ధన్,బీచుపల్లి,లక్ష్మయ్య,వైనం ఆంజనేయులు, రామాచారి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు వైద్య పరీక్షలు




**జమ్మికుంట, జూన్ 27( మన వార్త ప్రతినిధి):** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల కేశవపూర్ లోని కస్తూరిభా గాంధి బాలికల గురుకుల విద్యాలయంలో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 34 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని బాలికలకు డాక్టర్ సంధ్యారాణి మరియు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్త హీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, మెదడువాపు, టైఫా యిడు, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా బాలికలకు వివరించి చెప్పినారు. చేతుల పరిశుభ్రత గురించి మరియు హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి చెప్పినారు. బయటి తిను బండారాల జోలికి పోకుండా, మంచి పోషక పదార్తాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పాలు, పండ్లు మరియు గ్రుడ్లు తీసుకున్నట్లయితే రక్త హీనత రాకుండా ఉంటుందన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించుకోవాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ అరుణ, విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఎ ఎన్ ఎం లు సరళ,రమాదేవి ఆశా కార్యకర్త స్వప్న,ఉపాధ్యాయురాళ్లు మరియు విద్యాలయ బాలికలు పాల్గొన్నారు.

## శ్రీరామ నగర్ కాలనీలో తాగునీటి పైపులైన్ సమస్య పరిష్కారం:కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జూన్ 27, మనవార్త.** హయత్ నగర్ సర్కిల్ మన్సూరాబాద్ డివిజన్ శ్రీరామ నగర్ కాలనీలో ఎన్నో రోజుల నుండి తాగునీటి సమస్య ఉండడంతో సుమారు 24 లక్షల వ్యయంతో నూతన తాగునీటి పైపులైన్ల పనులను కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి ప్రారంభించిన జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా డివిజన్ శివారు ప్రాంతాలలో దాదాపు చాలా సంవత్సరాల కాలంగా ఇబ్బందులు పడుతున్నారని మొన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో నా డివిజన్లోని ఇంకా కొన్ని కాలనీలలో తాగునీటి సమస్య ఉందని మేయర్ అలాగే జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో డివిజన్లో వివిధ కాలనీలలో శాశ్వత సమస్యల పరిష్కారాలు జరుగుతున్నాయని అన్నారు. ఎలక్షన్లో ఇచ్చిన హామీ ప్రకారంగా ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ఎన్నో సమస్యలను పరిష్కరించుకున్నందుకు సంతోషకరంగా ఉందని అదేవిధంగా కాలనీవాసులు సహకారంతో డివిజన్ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు రమేష్, సక్రు నాయక్, కాలనీవాసులు గొలుసు శ్రీనివాస్ రెడ్డి,కొత్త శ్రీనివాస్ రెడ్డి, తెన్నూరు శ్రీనివాస్, సామ మహేష్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, పి.శ్రీనివాసరావు, ఉగాది అంజయ్య,ఎడవల్లి నరసయ్య, ప్రభాకర్ గుట్ట బిజెపి నాయకులు నక్క రాజేష్ గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి,నవీన్ రావు, పాతూరి శ్రీధర్ గౌడ్,కడారి యాదగిరి యాదవ్, వెంకటరమణ గౌడ్,సాయిరాం గౌడ్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భవాని వాడకట్టు సంఘం

## నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షుడిగా మాడిశెట్టి మహేష్ నియామకం







**వేములవాడ జూన్ 27 ( మన వార్త ప్రతినిధి )**

వేములవాడ పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు, ప్రధాన కార్యదర్శి కటకం శ్రీను, మరియు వారి కార్యవర్గం ఆధ్వర్యంలో భవాని వాడకట్టు సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడమైనది భవాని వాడకట్టు సంఘము అధ్యక్షునిగా మాడిశెట్టి మహేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా దెబ్బటి శ్రీనివాస్, కోశాధికారిగా కముటాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ దొంతుల శ్రీనివాస్, కొమురవెల్లి సంతోష్ కుమార్ ఎన్నిక కావడం జరిగింది. భవాని వాడకట్టు నూతన కార్యవర్గానికి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు మరియు కార్యవర్గం శుభాకాంక్షలు తెలియజేశారు. వీరికి శ్రీ రాజరాజేశ్వరస్వామి, ,శ్రీ వాసవి మాత ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భవాని వాడకట్టు సంఘం ఆర్యవైశ్య సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా వివో వై 400 ప్రో మొబైల్ ప్రారంభం...



**వేములవాడ జూన్ 27 ( మన వార్త ప్రతినిధి)**

కరీంనగర్ పట్టణం ముకురంపుర టూ టౌన్ ఏరియాలోని ఎస్ మొబైల్ స్టోర్ లో భారతదేశపు నెంబర్ వన్ గా నిలిచిన వివో కంపెనీ లోని కొత్త మోడల్ అయిన సరికొత్త టెక్నాలజీతో వై 400 ప్రో మొబైల్ ను గురువారం వివో మేనేజర్ కే. భాస్కర్ ఎస్. వికాస్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎస్ మొబైల్ షాప్ యాజమాన్యం పులి ప్రవీణ్ గౌడ్, వివో విబిఎ షాబాజ్ ఖాన్ లు మాట్లాడుతూ 25 కే బడ్జెట్లో మొదటిసారి ఏ 1 టెక్నాలజీ, అల్ట్రా స్లిమ్ త్రీడి కర్వ్ డిస్ప్లేతో 5500 ఎమ్ హెచ్ బ్యాటరీ,90 వాట్స్ ఫ్లాష్ చార్జ్ ,సోనీ ఐమాక్స్ కెమెరా, ఫ్రంట్ అండ్ రేర్ 4కె వీడియో రికార్డింగ్ ఇలా చాలా ఫ్యూచర్ లు ఉన్నాయని వారు తెలిపారు. అంతేకాకుండా తమ దగ్గర వివో మొబైల్ కొన్న ప్రతి కస్టమర్ కి అద్భుతమైన ప్రత్యేక ఆఫర్లు, బహుమతులు అందుబాటులో ఉన్నాయని, ఇలాంటి గొప్ప అవకాశాన్ని కస్టమర్లు సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ మొబైల్ లాంచింగ్ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూషన్ సయ్యద్ యాసిన్, ఎన్. నరేష్ కుమార్, కే మహేష్ తదితరులు పాల్గొన్నారు.